## 20 వేల కోట్ల ఆదాయాన్ని అధిగమించిన ఎస్‌సీఆర్

**జోన్ చరిత్రలో ఇదే తొలిసారి**

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): దక్షిణ మధ్య రైల్వే జోన్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్థూల ఆదాయం రూ.20 వేల కోట్లను అధిగమించి, రూ.20,338 కోట్లను నమోదు చేసింది. ఇంతటి ఆదాయం రావడం ఎస్‌సీఆర్ జోన్ చరిత్రలో ఇదే తొలిసారని బుధవారం రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 117 రైళ్లలో 6,921 అదనపు బోగీలు ఏర్పాటు చేయడంతో రూ. 5,731.8కోట్ల వరకు ఆదాయం వచ్చిందన్నారు. 2022-23లో 255.59 మిలియన్ల మంది ప్రయాణిస్తే, 2023-24లో 262.62 మిలియన్ల మంది ప్రయాణం చేసినట్టు వివరించారు. సరుకు రవాణా విభాగంలో రూ. 13,620 కోట్ల స్థూల ఆదాయం సాధించిందని, ఇది గత ఏడాదితో పోల్చితే ఈ సారి 4.4శాతం అధికమని తెలిపారు. కోచింగ్ విభాగాల్లో రూ.512 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని పేర్కొన్నారు. రైల్వే ఆధ్వర్యంలో వివిధ మార్గాల ద్వారా రూ.474 కోట్ల ఆదాయం నమోదైందని వెల్లడించారు.

## నేటి నుంచి గెజిటెడ్ ఉద్యోగాలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): వివిధ ప్రభుత్వ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 18 నుంచి 20 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి టీఎస్‌పీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాల్సిన అభ్యర్థుల జాబితాను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

# చదువు బరువు.. ఫీజుల దరువు

మొదటిపేజీ తరువాయి...

ఇప్పుడున్న ఫీజులు వచ్చే నెలలో ఉండవు. మొత్తంగా ఇంటర్ ఫీజులు రూ.4లక్షలు దాటే ప్రమాదం పొంచి ఉన్నది.

### గాలికొదిలేసిన సర్కారు


ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు పాతరేస్తున్నాయి. రాష్ట్రంలో ఈ వ్యాపారం విలువ వేల కోట్లలో ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. అయినా.. ఫీజుల నియంత్రణను సర్కారు గాలికొదిలేసింది. ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నది. కార్పొరేట్ కాలేజీల మాఫియాను అదుపు చేయలేకపోతున్నది. దీంతో కాలేజీలు రెచ్చిపోతున్నాయి. ఇష్టారీతిన ఫీజులను పెంచేశాయి. సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డే విద్యాశాఖమంత్రి హోదాలో ఉన్నారు. కానీ ఇంతవరకు ఫీజులపై ఒక్క సమీక్షనూ నిర్వహించకపోవటం గమనార్హం.

### కొటేషన్ ఇవ్వరు.. ఫోన్లు తీసుకెళ్లనివ్వరు

ఫీజుల వసూలు విషయంలో కాలేజీలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. తల్లిదండ్రులు అడ్మిషన్‌కు వెళితే ఓ పేపర్‌పై కొటేషన్ రాసి చూపిస్తారంతే. ఈ కొటేషన్‌ను తల్లిదండ్రులకు ఇవ్వరు. ఇలా చేస్తే దొరికిపోతామన్న ఆలోచనలో కాలేజీలు జాగ్రత్తపడుతున్నాయి. ఫొటోలు తీసుకుంటారేమోనని కనీసం సెల్ ఫోన్లు కూడా అనుమతించరు. కొన్ని కాలేజీలు కట్టిన ఫీజు మొత్తానికి రశీదులు ఇవ్వటం లేదు. ఆన్‌లైన్ చెల్లింపులూ నిషిద్ధమే. నగదు ఉంటేనే ఫీజులు కట్టించుకుంటున్నాయి. చెక్కులను కూడా కొన్ని కాలేజీలు అనుమతించటం లేదు.

### ఈ క్యాంపస్‌లలో ఫీజుల వాత

ఒకే విద్యాసంస్థ నిర్వహిస్తున్న క్యాంపస్‌లలో ఫీజుల్లో వ్యత్యాసం ఉంటుంది. ప్రాంతాన్ని బట్టి, క్యాంపస్‌ను బట్టి ఫీజులు గుంజుతున్నారు. నాగోల్ నీట్ (ఏసీ క్యాంపస్)లో ఫీజులు రూ.2 లక్షల పైమాటే. కూకట్‌పల్లి, నిజాంపేట, బాచుపల్లి, నాగోల్, కొల్లూరు క్యాంపస్‌లలో ఫీజులు



రూ.2.5 లక్షలు దాటాయి. మాదాపూర్ అయ్యప్ప సొసైటీల్లోని కాలేజీల్లో ఫిబవరి వరకు ఫీజు రూ.2.5 లక్షలు ఉండగా, పదో తరగతి పరీక్షలు పూర్తికాగానే ఏకంగా రూ.లక్ష పెంచారు. దీంతో ఫీజు రూ.3.5 లక్షలకు చేరింది. మాదాపూర్ మెయిన్ క్యాంపస్‌లో అడ్మిషన్ కోసం ఎంత చెబితే అంత ఫీజు కట్టేందుకు సిద్ధమైనా ఎగ్జామ్ రాయకుండా అడ్మిషన్ ఇవ్వరు. హైదరాబాద్ నల్లకుంటలోని పలు కాలేజీల్లోనూ రూ.2.5 లక్షల వరకు ఫీజు తీసుకుంటున్నారు.

- రాష్ట్రంలో 9.78 లక్షల మంది విద్యార్థులు ఉంటే గురుకులాలు, ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్నది 3.29 లక్షల మంది మాత్రమే. అంటే 6.49 లక్షల మంది (70 శాతం) ప్రైవేట్ కాలేజీల్లోనే చదువుతున్నారు.
- నిజాంపేట, బాచుపల్లి కాలేజీల్లో నిరుడు రూ.1.8 లక్షల వరకు ఫీజులు తీసుకోగా, ఈ ఏడాది రూ.2.5 లక్షలు చేశారు.

### ఫీజుల మోతలు.. విద్యార్థులకు వెతలు

- గతంలో అంబర్‌పేటలోని ఓ ప్రైవేటు కాలేజీ యాజమాన్యం ఫీజులు చెల్లించకపోవటంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. దీంతో ఆగ్రహించిన విద్యార్థి సంఘాల నేతలు పెట్రోల్ పోసి మంటలు అంటించారు. అప్పట్లో ఈ ఘటన కలకలం రేపింది.
- నిరుడు నార్సింగిలోని ఓ రెసిడెన్షియల్ కాలేజీలో చదవటం ఇష్టంలేని ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థి తండ్రి ఏడాది మొత్తం ఫీజు చెల్లించాడు. ఫీజు వృథా కావొద్దంటే ఏడాది చదవాల్సిందేనని తండ్రి చెప్పటంతో ఇష్టం లేక ఉరేసుకున్నాడు.
- మంచిర్యాల జిల్లాకు చెందిన జక్కుల అంజిత్ సర్టిఫికెట్లు చేతికి రాక, ఫీజు కట్టే స్థోమత లేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎంసెట్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు సర్టిఫికెట్లు లేకపోవటం, యాజమాన్యం రూ.40 వేలు ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడంతో అంజిత్ బలవర్మరణానికి పాల్పడ్డాడు.

### పలు రాష్ట్రాల్లో ఇలా..

ఫీజుల నియంత్రణలో పలు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తున్నాయి. రాజస్థాన్‌లో ఫీజులను ఖరారు చేసేందుకు 3 కమిటీలు ఏర్పాటు చేశారు. గ్రామస్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలోని ఈ కమిటీలు ఫీజులను ఖరారు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో స్కూళ్లు, జూనియర్ కాలేజీలకు మూడేండ్లకుగానూ ఒకేసారి ఫీజులను ఖరారుచేసి, అమలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలకు వేర్వేరు ఫీజు విధానాన్ని అమలు పరుస్తున్నారు. గుజరాత్‌లో 2017-18 నుంచి నిర్దిష్ట ఫీజు విధానాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించి స్కూళ్లవారీగా ఫీజులను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. మన దగ్గర ఫీజుల నియంత్రణను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. ఇంటర్ బోర్డు సైతం ప్రైవేట్ కాలేజీలు అంటే తమకు సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నది.

> **ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి**
>
> కార్పొరేట్ కాలేజీలు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నాయి. విద్యార్థులను అడ్డగోలుగా దోచుకుంటున్నాయి. కనీస ఫీజులను వాయిదాల్లో చెల్లించే అవకాశం ఇవ్వటం లేదు. ఇంటర్‌బోర్డు నియంత్రణలో ఈ కాలేజీలున్నాయా? లేవా? అన్న అనుమానం కలుగుతున్నది. అనుమతులిచ్చే వరకే ఇంటర్ బోర్డు పరిమితం అవుతున్నది. రాష్ట్రప్రభుత్వం పటిష్టమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి ఈ కాలేజీల దోపిడీని అడ్డుకోవాలి.
>
> - చింతకాయల ఝాన్సీ
>
> **కామన్ ఫీజు విధానాన్ని రూపొందించాలి**
>
> ఇంటర్ చదివే వారిలో అత్యధికులకు ఫీజులే ప్రధాన సమస్య. కార్పొరేట్ కాలేజీల్లో ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఫీజుల చెల్లించలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి కామన్ ఫీజు విధానాన్ని రూపొందించాలి. లేదంటే విద్యార్థులను సమీకరించి ఉద్యమిస్తాం.
>
> - శ్రీకాంత్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## ఆగస్టులో డిగ్రీ, పీజీ క్లాసులు : యూజీసీ

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : నూతన విద్యాసంవత్సరం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కీలక ఆదేశాలిచ్చింది. అన్ని వర్సిటీలు డిగ్రీ, పీజీ ఫస్టియర్ క్లాసులను ఆగస్టు మొదటివారం తర్వాతే నిర్వహించాలని సూచించింది. ఇందుకు వర్సిటీలు ముందుగానే అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించుకోవాలని, ప్రణాళికాబద్ధంగా విద్యాసంబంధ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించింది. ఇది విద్యాప్రమాణాల పెంపునకు దోహదపడుతుందని యూజీసీ స్పష్టంచేసింది. ఈ మేరకు 'మినిమం స్టాండర్డ్స్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఫర్ ది గ్రాంట్ ఆఫ్ ది ఫస్ట్ డిగ్రీ' పేరిట మార్గదర్శకాలను జారీచేసింది.

- వృత్తి విద్యాకోర్సులు మినహా డిగ్రీ, పీజీ ఫస్టియర్ తరగతులను ఆగస్టు మొదటివారం తర్వాతే ప్రారంభించాలి.
- డిగ్రీ, పీజీ సెకండియర్ తరగతులను జూలై మూడోవారం తర్వాత నిర్వహించాలి.
- అన్ని డిగ్రీ, పీజీ కోర్సుల ఫలితాలను జూన్ చివరివారంలో ప్రకటించాలి.

## నేటి నుంచి టీ శాట్‌లో డీఎస్సీ క్లాసులు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : డీఎస్సీ పోటీ పరీక్షలపై ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నట్టు టీ-శాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. టీ-శాట్ నిపుణ చానల్‌లో వివిధ సబ్జెక్టులపై ఈ నెల 18 నుంచి తొమ్మిది రోజులపాటు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ప్రత్యక్షప్రసారాలుంటాయని వెల్లడించారు. గణితం, సైన్స్, బయాలజీ, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ తదితర సబ్జెక్టులపై ప్రసారమయ్యే లైవ్ ప్రోగ్రామ్స్ మరుసటి రోజు విద్య చానల్‌లో సాయంత్రం 6 గంటలకు పునః ప్రసారం అవుతాయని తెలిపారు. డీఎస్సీ పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు ఫోన్‌కాల్ ద్వారా చర్చలో పాల్గొని, తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని వేణుగోపాల్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం జూలైలో డీఎస్సీ నిర్వహించనున్న విషయం తెలిసిందే.

## 24నుంచి ఎస్సీ గురుకులాల్లో సమ్మర్ స్పోర్ట్స్ మీట్

హైదరాబాద్, ఏప్రిల్17 (నమస్తే తెలంగాణ): సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీల్లో ఈ నెల 24 నుంచి మే 8 వరకు 6,7,8వ తరగతి విద్యార్థులకు స్పార్కిల్ పేరిట సమ్మర్ స్పోర్ట్స్‌మీట్ నిర్వహించనున్నట్టు సొసైటీ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అథ్లెటిక్స్, స్విమ్మింగ్, కబడ్డీ, ఖోఖో, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, జూడో, బాక్సింగ్, చెస్, హ్యాండ్‌బాల్ తదితర క్రీడావిభాగాల్లో స్పోర్ట్స్‌మీట్ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఒక్కో విభాగానికి 40 మంది చొప్పున 1,280 మంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. వీరంతా ఈ నెల 23లోగా సంబంధిత కేంద్రంలో రిపోర్ట్ చేయాలని సూచించారు.

## 'స్టార్టప్ ఇన్నోవేషన్'కు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): స్టార్టప్‌ల వ్యవస్థాపకులు, సరికొత్త ఆవిష్కరణలు చేసే ఔత్సాహికుల నుంచి 'స్టార్టప్ ఇన్నోవేషన్ అవార్డు-2024'కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. టీహబ్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అర్హత గల వారు ఈ నెల 21 వరకు టీహబ్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా పచ్చళ్లు డెలివరీ

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : వేసవిలో అందరికీ గుర్తొచ్చేది కొత్త అవకాయ పచ్చడి. ఈ సీజన్‌లో ఉండే డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ సీఎండీ సజ్జనార్ ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. అవకాయ పచ్చళ్లను ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా డెలివరీ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ బుక్ చేసుకున్నా 24 గంటల్లో డెలివరీ చేస్తామని వెల్లడించారు.

## 23న ఇంటర్ ఫలితాలు?

హైదరాబాద్, ఏప్రిల్ 17(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు ఈ నెల 23న వెల్లడించే అవకాశం ఉన్నది. ఒకవేళ సాంకేతిక సమస్యలు ఎదురైతే 24న విడుదల చేయనున్నారు. ఈ నెల 25న జేఈఈ మెయిన్ ర్యాంకులు విడుదలకానున్నందున ఈ నెల 23 లేదా 24న ఇంటర్ ఫలితాలు విడుదల చేయనున్నట్టు సమాచారం.

# పెరుగుతున్న రాబందుల సంతతి

- **రాష్ట్రంలో నాలుగేండ్లలో 10 నుంచి 33కు పెరుగుదల**
- **జటాయువు పేరుతో సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి**
- **కేంద్రానికి రాష్ట్ర అటవీశాఖ విజ్ఞప్తి**



హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): గతంలో ఊరు చివర గుంపులు గుంపులుగా ఎగిరే రాబందులు ఇప్పుడు కనిపించడంలేదు. ప్రపంచంలో అంతరించిపోతున్న జీవజాతుల జాబితాలో వీటిని కూడా చేర్చారు. ఈ అరుదైన రాబందుల ఉనికి మన రాష్ట్రంలో ఉండటమే కాకుండా..వాటి సంతతి కూడా పెరుగుతున్నదని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని పాలరాపుగుట్ట వీటికి కేంద్రంగా మారింది. దీంతో ఈ ప్రాంతాన్ని 'జటాయువు' పేరుతో సంరక్షణ కేంద్రంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని పెంచికల్‌పేట్ మండలం నంది గ్రామ సమీపంలో పాలరాపుగుట్ట ఉంది. ఈ గుట్టపై నాలుగేండ్ల క్రితం రాబందుల ఉనికిని గుర్తించారు. వాటి సంరక్షణకు నిధులను, సిబ్బందిని కేటాయించారు. గుట్టపై ఐదు ఎకరాల్లో ఫెన్సింగ్ వేసి, బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు. రాబందుల కదలికలను ఎప్పటికప్పుడు కెమెరాలో రికార్డు చేస్తున్నారు.

### నివాసానికి అనువుగా గుట్ట

పాలరాపుగుట్టకు చిన్నచిన్న రంధ్రాలు ఉండటంతో 'లాంగ్ బిల్డ్ వల్చర్' జాతి రాబందులు ఇక్కడ ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. నాలుగేండ్ల క్రితం పది రాబందులు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 33కు చేరినట్టు సర్వేలో తేలింది. ఈ గుట్టపై వందకుపైగా రాబందులు నివసించేలా సౌకర్యాలు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు పేర్కొన్నారు. బయాలజిస్ట్ రవికాంత్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ అధికారులు వీటి పర్యవేక్షణ చేపట్టారు. పశువులకు ఇన్ఫెక్షన్లు సోకినప్పుడు వాడే డైక్లోఫెనాక్ ఇంజెక్షన్లు రాబందులకు హానికరంగా మారినట్టు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. పశువులు కళేబరాలను తినడం వల్ల ఈ ఔషదం రాబందుల విసర్జక వ్యవస్థను దెబ్బతీయడంతో అవి చనిపోతున్నట్టు తేల్చారు. దీంతో డైక్లోఫెనాక్ మందులను పశువులకు ఉపయోగించకుండా నిషేధించారు.

# కోల్ పెన్షనర్లకు మరో 'సారీ'

- **కనీస పెన్షన్ రూ. వెయ్యిగా ఖరారు చేసిన కేంద్రం**
- **రూ. 20 వేలకు పెంచాలని పింఛన్‌దారుల డిమాండ్**

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): కోల్ పెన్షనర్లకు మరోసారి కేంద్రం రిక్త హస్తం చూపింది. కనీస పింఛన్ పెంపు విషయంలో పెన్షన్‌దారుల ఆశలపై నీళ్లు చల్లింది. బొగ్గు గని రిటైర్డ్ కార్మికుల కనీస పింఛన్‌ను ఇటీవల కేవలం రూ. వెయ్యికి పెంచింది. ఈ మేరకు ది కోల్‌మైన్స్ పెన్షన్ స్కీమ్-1998కి సవరణలు చేస్తూ, కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ గెజిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు అన్ని క్యాటగిరీల కార్మికుల కనీస పింఛన్ రూ.250 - రూ.350గా ఉంది. దీనిని రూ.20 వేలకు పెంచాలన్న డిమాండ్‌తో రిటైర్డ్ కార్మిక సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. గతంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించి, పలువురు ఎంపీలు, కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు అందజేశాయి. ఈ క్రమంలో కనీస పింఛన్ రూ.వెయ్యికి పెంచుతూ, గత మార్చి నుంచి అమల్లోకి వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది.

### పెన్షనర్ల అసంతృప్తి..

కేంద్రం తీసుకున్న నిర్ణయంపై రిటైర్డ్ కార్మికులు అసంతృప్తిగా ఉన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం రూ.వెయ్యి పింఛన్‌తో ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా 5 లక్షల మంది రిటైర్డ్ కోల్ కార్మికులుండగా, సింగరేణి వ్యాప్తంగా సుమారు లక్షకు పైగా ఉన్నారు. ఇందులో రూ. 250-రూ.350 వరకు పింఛన్ పొందుతున్న వారు 10 వేల మంది ఉన్నారు. కనీస పింఛన్‌ను రూ.20 వేలకు పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ కోల్ కార్మికులకు అన్ లిమిటెడ్ వైద్యసౌకర్యం కల్పించాలని, 50 శాతం కరువు భత్యం చెల్లించాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో బీఆర్‌ఎస్ నేత దుర్మరణం

- **సినీ నటుడు రఘుబాబు కారు ఢీ కొనడంతో దుర్ఘటన**
- **నల్లగొండ శివారులో ప్రమాదం**

నల్లగొండ, ఏప్రిల్ 17: నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్‌ఎస్ నేత దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సినీ హాస్య నటుడు రఘుబాబు బుధవారం సాయంత్రం బీఎండబ్ల్యూ కారులో హైదరాబాద్ నుంచి నెల్లూరు వైపు వెళ్తున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రం శివారుకు రాగానే అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై దుప్పలపల్లి రోడ్డులో ఉన్న దత్తసాయి వెంచర్‌కు బైక్‌పై వెళ్తున్న బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు(49)ను కారు ఢీకొట్టింది. దాంతో జనార్దన్ రావు అక్కడికక్కడే మృతి చెందారు.



జనార్దన్‌రావు (ఫైల్)

ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. జనార్దన్‌రావు మృతికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి సంతాపం తెలిపారు.

## చెరువుల కబ్జాపై పిల్

**లేఖను ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణన**

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): కబ్జాల వల్ల రాష్ట్రంలో ఎన్నో చెరువులు, కుంటలు కుంచించుకుపోయి వాటిలో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోతున్నదని ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణించాలని కోరుతూ జస్టిస్ ఈవీ వేణుగోపాల్ హైకోర్టుకు లేఖ రాశారు. హైదరాబాద్‌తోపాటు పటాన్‌చెరు, సంగారెడ్డి, నర్సాపూర్ తదితర ప్రాంతాల్లో 30కిపైగా చెరువులు ఆక్రమణలకు గురైనట్టు వివరించారు. దీంతో ఆ లేఖను పిల్‌గా పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పురపాలక, నీటిపారుదల, రెవెన్యూ, హోం శాఖల ముఖ్యకార్యదర్శులు, హెచ్‌ఎండీఏ చెరువుల పరిరక్షణ కమిటీ, హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్లను ప్రతివాదులుగా పేర్కొన్నది. ఈ పిల్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరుపనున్నది.

### జీఎస్టీ కమిషన్ ఉత్తర్వులపై హైకోర్టుకు ఆర్‌అండ్‌బీ శాఖ

హైదరాబాద్, ఏప్రిల్17 (నమస్తే తెలంగాణ): తమ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తూ జీఎస్టీ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులను వికారాబాద్ జిల్లా ఆర్‌అండ్‌బీ శాఖ హైకోర్టులో సవాల్ చేసింది. సంగారెడ్డి డివిజన్‌లో ఆగస్టు 2013 నుంచి జూన్ 2016 మధ్య కాలంలో చేసిన పనులకు సంబంధించి సేవాపన్ను చెల్లింపు విషయంలో 2018లో సంబంధిత విభాగానికి జీఎస్టీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. రూ.26,07,568 జరిమానా చెల్లించాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నది. దీనిపై సంబంధిత శాఖ స్పందించకపోవడంతో, రూ.78.12 లక్షలు యాక్సిస్, ఎస్‌బీఐ ఖాతాల నుంచి మినహాయించుకునేలా జీఎస్టీ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీనిని ఆర్‌అండ్‌బీ అధికారులు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సుజయ్‌పాల్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ గురువారం విచారణ చేపట్టే అవకాశం ఉన్నది.

## అనన్యరెడ్డికి మాజీ ఎమ్మెల్యే ఆల సన్మానం



సివిల్స్ తుది ఫలితాలలో జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్ సాధించి తెలంగాణ సత్తా చాటిన అనన్యరెడ్డిని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అభినందించారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లో అనన్యకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. తల్లిదండ్రులతోపాటు పొన్నకల్ గ్రామానికి, పాలమూరు జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చావని అనన్యరెడ్డిని కొనియాడారు. -మూసాపేట(అడ్డాకుల)

# నా కొడుకు కేసును సీబీఐకివ్వండి

- **లేకుంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి**
- **ఎన్‌కౌంటర్ చేస్తామంటూ డీసీపీ బెదిరిస్తున్నారు!**
- **కక్షతోనే నా కుటుంబంపై వేధింపులు**
- **బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్**

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ)/బోధన్: తన కొడుకుపై నమోదైన కేసులపై సీబీఐ లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్రంగా విచారణ జరిపించాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం విడుదల చేసిన ఓ వీడియో ద్వారా ఆయన పలు అంశాలను వెల్లడించారు. వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ తనపై, తన కుమారుడు రాహిల్‌పై కక్ష కట్టారని, చెయ్యని తప్పునకు నేరం అంటగడుతున్నారని తెలిపారు. మూడేండ్ల కిందటి జూబ్లీహిల్స్ కేసులో నేరం ఒప్పుకోకపోతే తన కొడుకును ఎన్‌కౌంటర్ చేస్తామంటూ డీసీపీ విజయ్‌కుమార్ బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తన కుమారుడికి ఏదైనా హాని జరిగితే దానికి డీసీపీతోపాటు పంజాగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని షకీల్ ఆ వీడియోలో హెచ్చరించారు. ఆ రోజు తన కుమారుడు అసలు డ్రైవింగ్ చేయనేలేదని చెప్పారు. 21 ఏండ్ల యువకుడిపై 21 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారని, ఎక్కడైనా ఇంత దారుణం ఉంటుందా? అని ప్రశ్నించారు. సంఘటన జరిగినప్పుడు దుబాయ్‌లో ఉన్న తనపైనా కేసు పెట్టారని తెలిపారు. తాను చట్టప్రకారం పోరాడుతానని, చిన్నపిల్లలను టార్గెట్ చేస్తూ వారి భవిష్యత్తును నాశనం చేయొద్దని హితవు పలికారు.

# సివిల్స్‌లో యశ్వంత్‌కు 627వ ర్యాంక్

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోచమ్మగడ్డ తండాకు చెందిన వడ్త్యావత్ యశ్వంత్ నాయక్ సివిల్స్‌లో సత్తా చాటారు. ఆల్ ఇండియా ఫలితాల్లో 627వ ర్యాంకు సాధించారు. పద్మ, ఉమాపతి దంపతుల కుమారుడైన యశ్వంత్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో పదో తరగతి, నారాయణ కాలేజ్‌లో ఇంటర్, మద్రాస్‌లో ఐఐటీలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. తర్వాత గుర్గావ్‌లో కొన్ని నెలలు ఉద్యోగం చేశాక సివిల్స్‌పై మక్కువతో బాగా చదివి ర్యాంక్ సాధించారు. సివిల్స్‌లో ర్యాంక్ సాధించిన తన కుమారుడికి తల్లి పద్మ స్వీట్ తినిపించి సంబురపడ్డది.



యశ్వంత్‌కు మిఠాయి తినిపిస్తున్న తల్లి పద్మ

# ఓటుకు నోటుపై నేడు 'సుప్రీం' విచారణ


**వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వెల్లడి**

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): సుప్రీం కోర్టులో గురువారం ఓటుకు నోటు కేసు విచారణ జరగనున్నదని వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. 2015లో జరిగిన ఈ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడ్డంగా దొరికారని, బేరం కుదుర్చుకున్న రూ.5 కోట్లలో రూ.50 లక్షలు ఇస్తూ రేవంత్ రెడ్డి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని చెప్పారు. 2017లో ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరిందని ఆయన గుర్తుచేస్తూ.. ఏడేండ్లైనా దర్యాప్తు ముందుకు సాగకపోతే ఇక సామాన్యులకు ఏం న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. ఈ కేసులో మత్తయ్య, సెబాస్టియన్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో నిందితులు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికినా దొరల్లా తిరుగుతున్నారని, నోట్ల కట్టలతో దొరికిన వ్యక్తి తెలంగాణకు సీఎం అయ్యారని, నోట్లు పంపిన వ్యక్తి మరోసారి సీఎం కావాలని తహతహలాడుతున్నారని చెప్పారు. ఓటుకు నోటుకు సంబంధించి సుప్రీంకోర్టులో 5 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని రామకృష్ణారెడ్డి గుర్తుచేశారు.

# ఆటోడ్రైవర్ ఆత్మహత్య

- **ఆటో నడవక.. అప్పులు తీర్చేదారి లేక**
- **మనస్తాపంతో బలవన్మరణం**
- **కరీంనగర్ జిల్లా చొప్పదండిలో విషాదం**

చొప్పదండి, ఏప్రిల్ 17: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఉపాధి కోల్పోయిన ఓ ఆటో డ్రైవర్ ఉసురుతీసుకున్నాడు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా చొప్పదండిలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గోపాల అనిల్ (30) కొన్నేండ్లుగా ఆటో నడుపుతూ జీవితాన్ని నెట్టుకొస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల క్రితం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. దీంతో ఆటోలో ప్రయాణికులు ఎక్కకపోవడంతో గిరాకీ తగ్గిపోయింది. అప్పటి నుంచి అప్పులు తెచ్చి కిస్తీలు కట్టాడు. అదీగాక నెల క్రితం ఆటోను అమ్ముకున్నాడు. అప్పటి నుంచి ఇంటి వద్దే ఖాళీగా ఉంటున్నాడు. ఉపాధి లేక అప్పులు తీర్చలేక మనస్తాపంతో ఆదివారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి మంగళవారం అర్ధరాత్రి మృతి చెందాడు. బుధవారం చొప్పదండి పట్టణంలో అనిల్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ అనిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



అనిల్ (ఫైల్)

SUPER HIT.. 2వ వారం




సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00, 6.00,9.00

SVC శ్రీలక్ష్మి & ఇంద్రనగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00, 2.15, 6.30, 9.30
SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.15, 2.30, 6.00, 9.30
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.50, 8.35PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.05AM,7.45 PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25, 4.05, 10.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50, 7.35, 10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00, 4.20, 7.55, 11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.20, 7.45, 10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15, 5.10,11.00
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.50,4.50,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.00, 7.40 PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.25, 4.30, 10.35
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.25,4.05,10.35
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 1.00, 7.40 PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 1.55 PM, 7.55 PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.55 PM, 7.55PM
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 11.30, 1.40, 7.50PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.30, 1.40, 7.50PM
Cinépolis సుధ - శాలిబండ 2.10 PM, 11.05 PM
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 1.30 PM, 7.50 PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.30 PM, 7.50 PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.30 PM, 7.50 PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10 PM, 7.50 PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.10 PM, 7.50 PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.25, 4.40, 7.25PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10, 1.15, 7.45, 10.50PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.20, 4.30, 7.40PM
INOX సత్యనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 10.30, 4.30, 7.40PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.00, 4.45, 10.40PM
ఎఎంఆర్ - మౌలాలి 10.45,5.00,11.00PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.15, 4.20, 7.20, 10.25
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.30 PM, 7.00 PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.00 PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.30 PM, 10.55PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.40, 1.15, 10.25PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.35, 7.25, 10.35
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.30, 7.50PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,4.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.45, 4.20, 10.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15 AM, 9.30 PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.35, 4.45, 10.30PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 4.20 PM, 10.20PM
జెపి ఎ/సి - చందానగర్ 10.35, 1.30,4.20,10.45
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.15 AM, 9.30 PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.50,1,30,4.40,10.20
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.25,7.20,10.25
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.45PM

శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీసాయిపూజ ఎ/సి - సూరారం 11.00, 2.00, 6.00, 9.00
తార్నాకా 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00, 2.00, 6.00, 9.00
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15, 2.30, 6.00, 9.15
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SV సినీస్వేర్ 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.00, 2.00, 6.00, 9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
యస్2 ఎ/సి - వరంగల్
కెపియస్ ఆదిత్య - ఖమ్మం
తిరుమల ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
ముక్తా శ్రీనివాస - కరీంనగర్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్‌వేణు - నిజామాబాద్
SVC విజయ్ - నిజామాబాద్
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
ఏషియన్‌శ్రీదేవి - హన్మకొండ
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
VLS శ్రీరామ - జగిత్యాల
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
సాయిబాబా - షాద్‌నగర్
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
శ్రీనివాస - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
ఏషియన్‌తిరుమల - సూర్యాపేట్
అలంకార్ ఎ/సి - సూర్యాపేట్
విష్ణురాం సినిమాస్ - కోదాడ
SVC జెమిని - మంచిర్యాల
శాంతమహల్ - తాండూర్
మిరజ్ సినిమాస్ - రాయచూర్